క్లుప్తంగా

ఒకటిన శంకర విజయేంద్ర సరస్వతీస్వామి తెనాలి రాక

తెనాలి: జగద్గురు శ్రీకంచి కామకోటి శంకరాచార్య శంకర విజయేంద్ర సరస్వతీ స్వామి ఏప్రిల్ ఒకటో తేదీన తెనాలిని సందర్శించనున్నారు. శ్రీశంకర సేవాసమితి, తెనాలి ఆధ్వర్యంలో ఆరోజు సాయంత్రం 5 గంటలలకు స్థానిక కొత్తపేటలోని తాలూకా హైస్కూలు ప్రాంగణలో పౌర ఆశీర్వచనం అందజేస్తారని నిర్వాహకులు తెలిపారు. సేవాసమితి ఆధ్వర్యంలో బుధవారం ఇక్కడి గంగానమ్మపేటలో కార్యక్రమ పోస్టర్‌ను ఆవిష్కరించారు. సాయంత్రం 4 గంటలకు పట్టణ కొత్తవంతెన నుంచి ఆరంభమయే స్వామి శోభాయాత్రలో సంప్రదాయ దుస్తుల్లో పాల్గొనాలని సూచించారు. సేవాసమితి బాధ్యులు వుప్పల వరదరాజులు, మున్సిపల్ వైస్ చైర్మన్ మాలేపాటి హరిప్రసాద్, పుచ్చా విజయకుమార్, మద్దాళి శేషాచలం, చుండూరు సాయి, కొల్లా గురునాధగుప్త, భాస్కరుని శ్రీనివాసరావు, నూకల భాస్కర్, ఎ.పూర్ణచంద్రరావు పాల్గొన్నారు.

రేపు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

తెనాలి అర్బన్: మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశాన్ని శుక్రవారం మధ్యాహ్నం 12 గంటలకు నిర్వహించనున్నట్లు కమిషనర్ ఎం.జశ్వంతరావు తెలిపారు. మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో నిర్వహించనున్న సమావేశానికి చైర్‌పర్సన్ సయ్యద్ ఖాలేదా నసీమ్ అధ్యక్షత వహిస్తారని చెప్పారు.

శ్రీరామనవమి ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి



తెనాలి టౌన్: శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని పట్టణంలోని మార్కెట్ సెంటర్ వద్ద సీతారామంజనేయస్వామి దేవస్థానం, దేవిచౌక్ సెంటర్‌లో సీతారామ మందిరం, పలు సీతారామ మందిరాల వద్ద వేడుకలకు ఏర్పాట్లు పూర్తి చేశారు. తాటాకు పందిళ్లు వేసి సిద్ధం చేశారు. సీతారామ మందిరాలలో గురువారం ఉదయం నుంచి పూజలు ప్రారంభంకానున్నాయి. పలు దేవతామూర్తుల ఉత్సవ ప్రతిమలను అమ్మవారికి సిద్ధంగా ఉంచారు. ఆలయాల ఈవోలు ఏర్పాట్లు చేశారు.

చిరుధాన్యాలతో ఆరోగ్యసిరి
సిరిధాన్యాల సదస్సులో వక్తలు



అత్తోట(తెనాలి): రోజువారి ఆహారంలో చిరుధాన్యాలను తప్పనిసరి చేసుకుంటే వ్యాధులకు దూరంగా జీవితం గడపవచ్చని డాక్టర్ ఉమాసుందరి అన్నారు. అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరం సందర్భంగా బుధవారం కొల్లిపర మండల గ్రామం అత్తోటలోని శ్రీసీతారామ కల్యాణమండపంలో 'సిరిధాన్యాల సదస్సు'ను నిర్వహించారు. జాతీయ ప్రకృతి వైద్య సంస్థ, పూనే, ప్రభుత్వ ఆయుష్, త్రిగుణ నేచర్‌క్యూర్ యోగ క్లినిక్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు. చిరుధాన్యాల ప్రాధాన్యాన్ని వక్తలు వివరించారు. చిరుధాన్యాలను రోజూ తీసుకోవటం వల్ల షుగర్, మోకాళ్లనొప్పులు వంటి సమస్యలకు దూరంగా ఉండొచ్చని డాక్టర్ ఉమాసుందరి చెప్పారు. ప్రముఖ వైద్యుడు డాక్టర్ రాజునాయుడు మాట్లాడుతూ చిరుధాన్యాల ఆహారం నిత్యజీవితంలో భాగమైతే కొన్ని రకాల క్యాన్సర్లకు దూరంగా ఉండొచ్చని చెప్పారు. తక్కువ ఖర్చుతో సాగుచేసే చిరుధాన్యాల సాగుతో రైతులకు లాభదాయకంగా ఉంటుందన్నారు. పైగా తక్కువ సాగునీటితోనే చిరుధాన్యాలను పండించుకోవచ్చని చెప్పారు. ప్రకృతి వైద్యుడు యర్రు బాపారావు, జిల్లా పరిషత్ హైస్కూలు ప్రధానోపాధ్యాయుడు శివనాగేశ్వరరావు మాట్లాడారు.

మున్నంగిలో..



మున్నంగి(కొల్లిపర): చిరుధాన్యాలలో పోషక విలువలు ఉంటాయని ఉపాధ్యాయులు రాము, మురళీ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జి.వెంకటరమణ తెలిపారు. మండలంలోని మున్నంగి గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం పోషణ పక్షోత్సవాల సందర్భంగా అవగాహన కల్పించారు. పోషణ పక్వాడా కార్యక్రమం చిత్ర ప్రదర్శనను తిలకించారు.

లారీలకు జరిమానా

తెనాలి రూరల్: ఓవర్ లోడుతో వెళుతున్న లారీలకు స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో అధికారులు జరిమానా విధించారు. తెనాలి మండలం కొలకలూరు వద్ద ఎస్ఈబీ తెనాలి ఇన్‌స్పెక్టర్ ఏవీ చలం, సిబ్బంది బుధవారం వాహన తనిఖీలు చేపట్టారు. నిబంధనలకు విరుద్ధంగా అధిక ఇసుక లోడుతో వెళుతున్న రెండు లారీలను గుర్తించి రూ.ఎనిమిది వేలు, రూ.నాలుగు వేలు చొప్పున జరిమానా విధించారు.

సంక్షేమానికి, అభివృద్ధికి ప్రభుత్వ ప్రాధాన్యం

ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్

తెనాలి: ప్రజా సంక్షేమానికి, అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ పేర్కొన్నారు. 3వ విడత వైఎస్సార్ ఆసరా సంబరాలు నియోజకవర్గంలో వరుసగా మూడో రోజు బుధవారం నిర్వహించారు. నాజరుపేటలోని 10వ వార్డు సచివాలయం ఆవరణలో బుధవారం ఏర్పాటైన సభలో పట్టణ 5 నుంచి 11 వార్డులకు చెందిన స్వయం సహాయక సంఘాల మహిళలకు రూ.1.75 కోట్ల నమూనా చెక్కును తెనాలి ఎమ్మెల్యే అందజేశారు. సభలో మాట్లాడుతూ, గత ప్రభుత్వం డ్వాక్రా సంఘాల్లోని మహిళలకు రుణమాఫీ చేస్తామని ఇచ్చిన హామీని ఆయన గుర్తుచేశారు. వాగ్దానం అమలుచేయకుండా తీరా ఎన్నికలముందు పసుపు కుంకుమ పేరుతో డబ్బులు వేసి మభ్యపెట్టాలని చూసినా, ప్రజలంతా సరైన తీర్పునిచ్చారని ఎమ్మెల్యే అన్నారు. తెనాలి నియోజకవర్గంలో ఇప్పటికి రూ.104.44 కోట్లు, పట్టణంలోని సంఘాలకు రూ.34 కోట్లు ఖాతాల్లో వేసినట్లు తెలిపారు. మున్సిపల్ చైర్‌పర్సన్ సయ్యద్ ఖలేదా నసీమ్, మున్సిపల్ కమిషనర్ ఎం.జస్వంతరావు మాట్లాడుతూ, వైస్‌చైర్మన్ మాలేపాటి హరిప్రసాద్, కృష్ణబలిజ, పూసల కార్పొరేషన్ డైరెక్టర్ కావేటి నిర్మల, కౌన్సిలర్లు తోట రఘురామ్, కఠారి రత్నకుమారి, తిరుమలశెట్టి సామ్రాజ్యం మాట్లాడారు. తాడిబోయిన రమేష్, వీరిశెట్టి భాస్కర్, హరిదాసు గౌరీశంకర్, కఠారి హరీష్, తిరుమలశెట్టి శ్రీనివాసరావు, పెచ్చింగ్ సుభాని మాట్లాడారు.



ఆసరా నమూనా చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే శివకుమార్

రెవెన్యూ రికార్డుల ప్రక్షాళనకే రీ–సర్వే

తెనాలి రూరల్: రాష్ట్రంలో అస్తవ్యస్తంగా ఉన్న రెవెన్యూ రికార్డుల ప్రక్షాళన, భూ వివాదాలు, పొలం గట్ల సమస్యలకు శాశ్వత పరిష్కారమే లక్ష్యంగా వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ తెలిపారు. తెనాలి మండలంలోని మల్లెపాడు, నందివెలుగు, సంగంజాగర్లమూడి గ్రామాల్లో సమగ్ర రీ–సర్వే కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మల్లెపాడు పంచాయతీ కార్యలయం వద్ద నిర్వహించిన గ్రామ సభలో ఎమ్మెల్యే శివకుమార్ రైతులతో మాట్లాడారు. దేశంలోని కోర్టు కేసుల్లో 60 శాతంకు పైగా భూ వివాదాల కేసులే ఉన్నాయని, రీ–సర్వే ద్వారా భూ వివాదాలు పరిష్కారమవుతాయని చెప్పారు. తహసీల్దార్ కె.రవిబాబు మాట్లాడుతూ రీ సర్వే కోసం ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశామని, మొబైల్ అప్పిలేట్ అథారిటీగా డెప్యూటీ తహసీల్దార్ స్థాయి అధికారిని నియమించామని చెప్పారు. మల్లెపాడుకు చెందిన రైతు బెన్‌హర్ పొలంలో సర్వే జరగుతున్న తీరును ఎమ్మెల్యే శివకుమార్ పరిశీలించారు. గ్రామ సభకు ఎంపీపీ చెన్నుబోయిన శ్రీనివాసరావు అధ్యక్షత వహించగా, గ్రామ సర్పంచి పినపాటి భారతీదేవి, ఎంపీటీసీ పినపాటి రత్నకుమారి, గ్రామ కార్యదర్శి వైవీడీ ప్రసాద్, మాజీ ఎంపీటీసీ పినపాటి నిరంజన్, వైఎస్సార్ సీపీ గ్రామ అధ్యక్షుడు పినపాటి గంగయ్య, పినపాటి అనిల్‌కుమార్, పినపాటి సునీల్‌కుమార్, పినపాటి కొండలరావు, పినపాటి రవికిరణ్, పినపాటి వందనరాజు, పినపాటి యోహాన్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే గడప గడపకు..

- ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్
- 15వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వం

తెనాలి అర్బన్: స్థానిక సమస్యల పరిష్కారానికే గడప గడపకు మన ప్రభుత్వం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ పేర్కొన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని 15వ వార్డు డిపో సెంటర్ , గౌడ కాలనీ నుంచి బుధవారం ప్రారంభించారు. మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, 15వ వార్డు కౌన్సిలర్ గుంటూరు కోటేశ్వరరావు, నాయకుడు గుంటూరు గోపి ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. అక్కడ ఏర్పాటు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందించిన సంక్షేమంపై అవగాహన కల్పించారు. లబ్ధిని అడిగి తెలుసుకున్నారు. వార్డులో రెండు రోడ్లు, మూడు కాలువలు, విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయాలని స్థానికులు కోరారు. స్పందించిన ఎమ్మెల్యే తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అదే విధంగా ముగ్గురు పెన్షన్ నిలిచిపోయినట్లు తన దృష్టికి తీసుకొచ్చారని వచ్చే నెలలో పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తెనాలి పట్టణంలోని 15వ వార్డులో మూడేళ్ల కాలంలో రూ.35కోట్ల సంక్షేమాన్ని తమ ప్రభుత్వం అందించినట్లు చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సయ్యద్ ఖాలేదా నసీమ్, వైస్ చైర్మన్ మాలేపాటి హరిప్రసాద్, కౌన్సిలర్లు యాతాటి అనిల్, తాడిబోయిన రామయ్య, పేరం సంజీవరెడ్డి, తోట రఘురామ్, కుర్రా సుజాత, కొర్ర యశోద, కొమరబత్తుని జయపాల్, షేక్ ఇస్మాయేల్, కో–ఆప్షన్ సభ్యుడు పెచ్చింగ్ సుభానీ, నాయకులు మేడిపల్లి ప్రభాకర్, సుంకర కొండలరావు, చెన్ను శ్రీనివాసరావు, సురపుల వెంకట్రావు, సుబ్రమణ్యం మాష్టారు, మామిడిబత్తుల సుబ్రహ్మణ్యం, హరిదాసు గౌరిశంకర్, పీకా నాగరాజు, శివరామకృష్ణ, కౌజర్ జాహా, ములుకుట్ల రఘునాథ్, లక్ష్మణ్ శాస్త్రి, రామకృష్ణ, శ్రీనివాస్, నారాయణ, శేషగిరి, గుడిపూడి శివకృష్ణ, గిరిచంద్ర, భీమనపల్లి వెంకటేష్, మన్నెం శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఉమేష్‌చంద్రకు ఘన నివాళి



ఉమేష్‌చంద్ర విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న చైర్‌పర్సన్ ఖలేదా నసీమ్, డీఎస్పీ కె.స్రవంతిరాయ్

తెనాలి రూరల్: ఐపీఎస్ అధికారి దివంగత చదలవాడ ఉమేష్‌చంద్ర జయంతిని పురస్కరించుకొని తెనాలి సబ్‌డివిజన్ పోలీసులు బుధవారం ఘన నివాళులర్పించారు. చెంచుపేటలోని రావి అమ్మయ్య చౌక్‌లోని ఆయన విగ్రహానికి మున్సిపల్ చైర్‌పర్సన్ సయ్యద్ ఖలేదా నసీమ్, డీఎస్పీ కె.స్రవంతిరాయ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం చైర్‌పర్సన్ మాట్లాడుతూ పోలీస్‌శాఖ, ప్రజలకు ఉమేష్‌చంద్ర చేసిన సేవలను గుర్తు చేశారు. కార్యదీక్ష, పట్టుదల కలిగిన వ్యక్తి ఉమేష్‌చంద్ర అన్నారు. లక్ష్యం మంచిదయితే లోకానికి ఉపయోగపడుతుందని నమ్మిన వ్యక్తని చెప్పారు. ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకుని వాటిని సాధించే దిశగా కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు. డీఎస్పీ మాట్లాడుతూ ఉమేష్‌చంద్ర ఆశయాలను కొనసాగించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. పోలీసుల పనితీరు ఇలా కూడా ఉంటుందా అని ఉమేష్‌చంద్ర చేసి చూపించారని కొనియాడారు. తొలుత ఉమేష్‌చంద్ర చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో టూ టౌన్, త్రీ టౌన్, రూరల్ సీఐలు ఎస్.వెంకటరావు, యు.శ్రీనివాసులు, కె. శ్రీనివాసరెడ్డి, ఎస్ఐలు ఎం.వివిజయ్‌కుమార్, ఉమామహేశ్వరరావు, ఉమేష్‌చంద్ర కుటుంబ సభ్యులు జాస్తి భుజంగరావు, చదలవాడ హరినారాయణ, దేవాభక్తుని ఉమామహేశ్వరరావు, తుమ్మల సత్యనారాయణ, వై.లక్ష్మయ్య, కె.దామోదరరావు పాల్గొన్నారు.

ఉత్సాహంగా బీ ఫార్మసీ విద్యార్థుల ఫేర్‌వెల్

తెనాలి: స్థానిక బుర్రిపాలెంరోడ్డులోని ఏఎస్ఎన్ ఫార్మసీ కాలేజ్‌లో బుధవారం ఫేర్‌వెల్ అట్టహాసంగా నిర్వహించారు. ముగింపు సభలో ఏఎస్ఎన్ విద్యాసంస్థల చైర్మన్, స్థానిక ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఫార్మసిస్టు ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. కాలేజ్‌లో పాఠ్యాంశాల బోధనతోపాటు లైబ్రరీని వినియోగించుకోవటం, కరెంట్ ఎఫైర్స్‌పై అవగాహన కలిగిఉండటం ముఖ్యమని చెప్పారు. వివిధ అంశాల్లో విజేతలకు జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలను అందజేశారు. కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వెంకటరమణ అధ్యక్షత వహించారు. బీఫార్మసీ కోర్సు ఇన్‌చార్జి కె.కళ్యాణ్ చక్రవర్తి, డాక్టర్ వి.కోటిరెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

పోలీస్ సిబ్బంది కుటుంబాలకు అండగా ఉంటాం

బాపట్ల టౌన్: పోలీస్ సిబ్బంది కుటుంబాలకు అండగా ఉంటామని జిల్లా ఎస్పీ వకుల్‌జిందాల్ తెలిపారు. కొల్లూరు పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తూ అనారోగ్యంతో మృతి చెందిన కానిస్టేబుల్ కుటుంబానికి అడిషనల్ కర్పస్ ఫండ్ చెక్కు రూ.లక్షను అతడి భార్య నాగపావనికు ఎస్పీ వకుల్‌జిందాల్ బుధవారం అందజేశారు. ఎస్పీ వకుల్‌జిందాల్ మాట్లాడుతూ 2022 అక్టోబర్ 18 న అనారోగ్యంతో మరణించారన్నారు. పోలీసుశాఖలో అంకిత భావంతో విధులు నిర్వర్తించే సిబ్బంది మరణించడం బాధాకరమన్నారు. అటువంటి వారి కుటుంబాలకు పోలీస్ శాఖ అండగా ఉంటుందన్నారు. ప్రభుత్వం నుంచి అందాల్సిన ఇతర అన్ని బెనిఫిట్స్‌ను త్వరితగతిన వచ్చేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో డీపీఓ బి.సెక్షన్ సూపరింటెండెంట్ కె.రాధిక పాల్గొన్నారు.

సీతారామాంజనేయస్వామి ఆలయంలో కుంకుమ పూజలు

తెనాలి టౌన్: పట్టణ మార్కెట్ సెంటర్‌లోని శ్రీ సీతారామాంజనేయస్వామి ఆలయం(దొంగరాముడి గుడి)లో మంగళవారం శ్రీరామనవమి పండుగను పురస్కరించుకుని మహిళలు కుంకుమ పూజ నిర్వహించారు. ఆలయంలో ఉదయం తొమ్మిది గంటల నుంచి 11 గంటల వరకు కుంకుమార్చన, ఆంజనేయస్వామివారికి నాగవళ్ళి దళార్చన, నీరాజన మంత్రపుష్పం, ఆశీర్వచన కార్యక్రమాలు నిర్వహించారు. బ్రహ్మశ్రీ ములుకుట్ల విశ్వనాథశర్మ రామాయణ ప్రవచనం జరిపారు. అర్చకులు పూజలు జరిపారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ ధర్మకర్త రాంబాబు, కార్యనిర్వహణాధికారి అమర్‌నాథ్‌లు పర్యవేక్షించారు.



ప్రవచనం చేస్తున్న బ్రహ్మశ్రీ విశ్వనాథ శర్మ

క్షయ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం పంపిణీ

తెనాలి అర్బన్: స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంక్ సేవలతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలలో ముందజల్లో ఉంటుందని ఎస్‌బీఐ చెంచుపేట బ్రాంచ్ మేనేజర్ ఎస్.వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. ఎస్‌బీఐ సహకారంతో తెనాలి జిల్లా వైద్యశాలలోని టీబీ యూనిట్‌లో బుధవారం క్షయవ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని 1200 మంది క్షయవ్యాధిగ్రస్తులకు ఆరు నెలలపాటు పౌష్టికాహారాన్ని అందించాలని తమ బ్యాంక్ ఉన్నతాధికారులు నిర్ణయించినట్లు చెప్పారు. దానిలో భాగంగా తెనాలిలో వీటిని పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో టీబీ యూనిట్ తెనాలి సూపర్‌వైజర్ పి.రవికుంమార్, స్టాఫ్ నర్సు జి.శ్రీలత పాల్గొన్నారు.



పౌష్టికాహారాన్ని పంపిణీ చేస్తున్న ఎస్‌బీఐ మేనేజర్ వెంకటేశ్వరరావు, సూపర్‌వైజర్ రవికుమార్


క్షయ వ్యాధిపై ఇంటింటి సర్వే

కొల్లిపర: ప్రతి గ్రామంలో క్షయవ్యాధిపై అవగాహన కల్పిస్తున్నట్లు తెనాలి క్షయవ్యాధి నివారణ విభాగం సూపర్‌వైజర్ పల్లికొండ రవికుమార్ తెలిపారు. కొల్లిపర గ్రామంలో క్షయవ్యాధిపై ఇంటింటి సర్వే బుధవారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు టీబీతో బాధపడుతున్న వారి కుటుంబ సభ్యులను ప్రత్యేకంగా పరీక్షించి వారికి ఈ వ్యాధులపై అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎన్ఎం వేముల లక్ష్మి, ఎం.ఎల్.హెచ్.పి. బి.సుస్మిత, ఆశ కార్యకర్త విజయకుమారి పాల్గొన్నారు.

ప్రజ్ఞా వికాసం పరీక్షలలో విద్యార్థుల సత్తా

భట్టిప్రోలు: పదో తరగతి విద్యార్థులకు మారిన పరీక్ష విధానంపై అవగాహన కల్పించేందుకు ఎస్ఎఫ్ఐ, యూటీఎఫ్, జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజ్ఞా వికాసం 2023 మోడల్ పరీక్షలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు బుధవారం ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు అందించారు. ఈ సందర్భంగా భట్టిప్రోలులోని టీఎంరావు, సిద్ధార్థ, విశ్వశాంతి, పల్లెకోన జెడ్పీ, సూరేపల్లిలోని వీపీ అండ్ జీఎస్ఎం హైస్కూల్స్‌లలో పరీక్షలు రాసిన వారిలో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన వారికి బహుమతులు అందచేసి అభినందించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ బాపట్ల జిల్లా అధ్యక్షుడు పి.మనోజ్ కుమార్, హెచ్ఎంలు సి. రామకోటేశ్వరరావు, వి.భారతి, పి.ఫణి పార్థసారథి, వి.నాగేశ్వరరావు, శ్రీనివాస శర్మ పాల్గొన్నారు.

● ఆకట్టుకున్న ప్రఖ్య నృత్య బృందం



నృత్యప్రదర్శనలో తేజస్విప్రఖ్య (కుడి చివర), బృందం

తెనాలి: విశాఖపట్టణంలో జీ–20 దేశాల సదస్సు ప్రారంభ వేడుకల్లో తెనాలికి చెందిన ఆరాధ్యుల తేజస్వి ప్రఖ్య బృందం నృత్య ప్రదర్శన అలరించింది. కూచిపూడి నృత్య విభాగంలో 'అదివో...అల్లదివో' కీర్తనకు తేజస్వి ప్రఖ్య బృందం నృత్యాభినయం చేశారు. ఈ బృందాన్ని పట్టణ రంగస్థల కళాకారుల సంఘం అధ్యక్షుడు ఎం.సత్యనారాయణశెట్టితో పాటు అద్దేపల్లి లక్ష్మణశాస్త్రి, పిట్టు కోటేశ్వరరావు, లక్కరాజు లక్ష్మణ రాజు అభినందించారు.

దాడి కేసులో నిందితులకు జైలు

వేమూరు: దాడి కేసులో ఇద్దరు నిందితులకు జైలు శిక్ష, జరిమానా విధిస్తూ తెనాలి కోర్టు అదనపు సీనియర్ సి విల్ జడ్జి కె.వాణి బుధవారం తీర్పునిచ్చారు. వేమూరు ఎస్ఐ చౌడయ్య అందించిన వివరాలు.. కొల్లిపర మండలం చక్రయపాలేనికి చెందిన డేగల శ్రీనివాస్ కుమా ర్, చందు మంగమ్మ, అమ్మిశెట్టి ప్రవీణ్ కుమార్, తల్లి వెంకటసుబ్బమ్మ కుటుంబాలకు పూర్వీకుల నుంచి వచ్చిన వ్యవసాయ సాగు భూమి విభజన వివాదం కోర్టులో పెండింగ్ ఉంది. ఇరువురి మధ్య గొడవలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో 2020లో అమ్మిశెట్టి ప్రవీణ్‌కుమార్, తల్లి వెంకటసుబ్బమ్మ కొల్లిపర పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసి ఇంటికి వస్తుండగా వే మూరు మండలం చదలవాడలో పొలిమేర వద్ద దాడి చేశారు. నేరం రుజువుకావడవతో శ్రీనివాస్‌కుమార్‌కు ఐదేళ్లజైలు శిక్ష, రూ.20వేలు జరిమానా, చందు మంగమ్మకు మూడేళ్ల జైలు శిక్ష, రూ.20 వేలు జరిమానా విధించినట్లు పేర్కొన్నారు. అదే విధంగా బాధితులకు రూ.10 వేలు చెల్లించాలని తీర్పులో పేర్కొన్నారు.

యువకుడిపై దాడి చేసిన వ్యక్తిపై కేసు

కొల్లూరు: ఓ యువకుడిపై దాడి చేసి ఘటనపై బుధవారం కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాలు.. స్థానిక రెడీమేడ్ దుకాణంలో కొత్తమాసు సాయి పనిచేస్తున్నాడు. వేమూరు మండలం పెరవలిపాలేనికి చెందిన ఓ వివాహితకు యువకు డు ఫోన్ చేసి వేధిస్తుండటంతో ఆమె భర్త మంగళవారం రాత్రి కొల్లూరు వచ్చి యు వకుడు పనిచేస్తున్న దుకాణంవద్దకు వెళ్లి యువకుడ్ని బయటకు పిలిచాడు. ఇద్దరు మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. పక్కనే ఉన్న దుకాణంలో అమ్మకానికి ఉంచిన పచ్చ డి జాడీతో యువకుడిపై దాడి చేయడంతో సాయి గాయపడ్డాడు. క్షతగాత్రుడి ఫిర్యా దు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ రామయ్య తెలిపారు.

సారా తరలిస్తున్న ఇద్దరి అరెస్ట్

రేపల్లె రూరల్: సారా ద్విచక్ర వాహనంపై నల్లూరు నార్త్ గ్రామానికి తరలిస్తున్న ఇద్దరిని అరెస్ట్ చేసి కోర్టుకు హాజరుపరిచినట్లు ఎస్ఐ భరత్‌కుమార్ బుధవారం తెలిపారు. గుడ్డికాయలంక గ్రామానికి చెందిన పడమటి శ్రీనివాసరావు, అతడి తండ్రి నాంచారయ్య 20 లీటర్ల సారాను నల్లూరునార్త్ గ్రామానికి ద్విచక్ర వాహనంపై తీసుకెళ్తుండగా అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. సారా విక్రయిస్తున్న రేపల్లెకు చెందిన ఆలపాటి కిరణ్‌కుమార్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపామన్నారు. చట్ట వ్యతిరేక కార్యక్రమాల సమాచారాన్ని ప్రజలు 94407 96169 నంబరుకు సమాచారం ఇవ్వాలని కోరారు.

పేకాట స్థావరాలపై పోలీసుల దాడి

నిజాంపట్నం: జూదాలకు పాల్పడితే ఎంతటివారైనా సహించేది లేదని నగరం స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో సీఐ శ్రీనివాసరావు హెచ్చరించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బుధవారం మండలంలోని అడవులదీవిలో పేకాట స్థావరాలపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో పేకాటాడుతున్న 9 మందిని అదుపులోనికి తీసుకుని రూ.2500, ఏడు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. స్వాధీనం చేసుకున్న వాటిని అడవులదీవి పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ రవికి అప్పగించినట్లు తెలిపారు.

రాష్ట్ర స్థాయి ప్రదర్శనలో 'కొలకలూరు' ప్రతిభ

తెనాలి టౌన్: చదువుతో పాటు వృత్తి నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడం ద్వారా భవిష్యత్‌లో రాణించవచ్చని పాఠశాల తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ పినపాటి అనిల్‌కుమార్ పేర్కొన్నారు. విజయవాడలో ఈ నెల 28న రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన ఈఎండీపీ ఎక్స్‌పోలో కొలకలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఏర్పాటు చేసిన ప్రాజెక్ట్ రాష్ట్రస్థాయి సోషల్ ప్రాజెక్ట్ విన్నర్‌గా నిలిచింది. ప్రాజెక్ట్ గైడ్‌గా వ్యవహరించిన ఉపాధ్యాయులు ఎం.అన్నారావు, విద్యార్థులతో క్రాఫ్ట్ నమూనాలు తయారు చేయించిన వి.విజయలక్ష్మిలను బుధవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అభినందించారు. వారికి శాలువాలు, జ్ఞాపికలతో సత్కరించి, బహుమతి కిట్‌లను పాఠశాల హెచ్ఎం.శోభాదేవి అందజేశారు. ఎన్.ఎం.ఎం.ఎస్ ఉపకార వేతనం అర్హత సాధించిన 8వ తరగతి విద్యార్థి పొన్నెకంటి ధనుష్‌ను కమిటీ చైర్మన్ అనిల్, హెచ్ఎం.శోభాదేవి అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు డేవిడ్ సన్, లక్ష్మయ్య, మారుతీ కిరణ్, నాగయ్య పాల్గొన్నారు.



ప్రాజెక్ట్ గైడ్ టీచర్స్ అన్నారావు, విజయలక్ష్మి, విద్యార్థులను సత్కరిస్తున్న కమిటీ చైర్మన్ అనిల్

సేవాభావాన్ని పెంపొందించుకోవాలి

తెనాలి టౌన్: విద్యార్థి దశలో సమాజం గురించి తెలుసుకోవాలని, చరిత్ర చూసి నేర్చుకోవాలని, అనేక పుస్తకాలు చదివి జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం భూగర్భశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ పి.రత్నాకర్ పేర్కొన్నారు. రూరల్ మండలం కొలకలూరులో బాపట్ల వ్యవసాయ కళాశాల విద్యార్థులు నిర్వహిస్తున్న జాతీయ సేవా పథకం(ఎన్ఎస్ఎస్) ప్రత్యేక శిబిరం బుధవారంతో ముగిసింది. ముగింపు సందర్భంగా పంటల్లో వచ్చే తెగుళ్ల, మందులు, పురుగు మందులు, వాటి నివారణ గురించి ప్రదర్శన ఏర్పాటు చేశారు. ప్రోగ్రామ్ ఆఫీసర్ ప్రసన్నకుమారి అధ్యక్షతన ముగింపు సభ నిర్వహించారు. సభలో రత్నాకర్ మాట్లాడుతూ వారం రోజుల పాటు విద్యార్థులు గ్రామంలో రైతులతో, ప్రజలతో మమేకమై సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. విద్యార్థినీలు దేశం గురించి, రైతుల గురించి పాడిన పాటలు అలరించాయి. కొత్త సాంకేతికను వ్యవసాయ రంగంలో రైతులు ఎలా ఉపయోగించుకోవాలో ప్రదర్శన రూపంలో చేసి చూపించారు. వ్యవసాయ రంగం గురించి రైతులకు తెలియజేస్తూ వారికి సహాయ పడాలని పలువురు సూచించారు. శిబిరంలో వారం రోజుల పాటు చేసిన కార్యక్రమాలను ప్రసన్నకుమారి వివరించారు. సభలో వైస్ ఎంపీపీ కోడూరు స్వప్న, ఎంపీటీసీలు నాగేదేవిక, సీతమ్మ, సొసైటీ చైర్మన్ గంపల పెద్దబ్బాయి, పంచాయతీ కార్యదర్శి టి.విద్యాసాగర్, మండల వ్యవసాయాధికారి జి.ప్రేమ్‌సాగర్, ఆర్బీకే వీఏఏ నాగరాజు, సుద్దపల్లి శరత్ వెంకయ్య, పి.విజయ్ వర్ధన్ మాట్లాడారు. సభలో పాల్గొన్న అతిథులకు ప్రోగ్రామ్ ఆఫీసర్ ప్రసన్నకుమార్, పిడి.నాగలక్ష్మిలు జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ దిలీప్, సుద్దపల్లి మురళీధర్, కోడూరు రమేష్, కార్తికేయ పాల్గొన్నారు.



ప్రోగ్రామ్ ఆఫీసర్స్ ప్రసన్నకుమారి, నాగలక్ష్మిలకు జ్ఞాపికలు అందజేస్తున్న ప్రొఫెసర్ రత్నాకర్

గంజాయి స్వాధీనం

తెనాలి రూరల్: పెద్దమొత్తంలో గంజాయిని టూటౌన్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. తెనాలి ఐతానగర్ ప్యాడిసన్‌పేట కమ్యూనిటీ హాలు వద్ద ఐలా శ్రీనివాస్, మరో ఐదుగురు యువకులను అదుపులోకి తీసుకుని, వీరి వద్ద నుంచి 14.50 కిలోల గంజాయి బుధవారం స్వాధీనం చేసుకున్నారు. నిందితుల్లో ఇద్దరు నందులపేటకు చెందిన వారు కాగా నలుగురు ఐతానగర్ వారే. కమ్యూనిటీ హాలు వద్ద కూర్చుని తమ వెంట తెచ్చిన గంజాయిని చిన్న చిన్న పొట్లాలుగా మారుస్తుండగా పోలీసులకు పట్టుబడ్డారు.

బుర్రకథ కళాకారుడు కృష్ణకు సన్మానం

తెనాలి అర్బన్: నందమూరి తారకరామారావు శత జయంతి ఉత్సవాల్లో భాగంగా పెమ్మసాని థియేటర్‌లో బుధవారం లవకుశ చిత్రాన్ని ఉచితంగా ప్రదర్శించారు. గురువారం సీతారామకళ్యాణం చిత్రాన్ని ప్రదర్శించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అనంతరం బుర్రకథ కళాకారుడు దాసరి కృష్ణను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో దాసరి నరసయ్య, సూర్యదేవర లీలావతి, సంధ్య, చల్లగాలి ఆంజనేయరాజు, పెమ్మసాని పోతురాజు, డాక్టర్ అయినాల మల్లేశ్వరరావు, సోమవరపు సాంబశివరావు, ఈదర శ్రీనివాసరావు, ఎన్టీఆర్ జగన్, ముప్పనేని రాఘవరావు, గుమ్మడి ప్రసాద్, ముళ్ళపూడి వెంకట్, నల్లూరి శ్రీనివాస్, యతీష్‌బాబు పాల్గొన్నారు.



కృష్ణను సన్మానిస్తున్న నరసయ్య, లీలావతి తదితరులు